కడప-అన్నమయ్య

ప్రభాత వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 15 మార్చి 2026


## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు

### మైదుకూరు పట్టణ సి.ఐ రమణారెడ్డి



మైదుకూరు మార్చి 14, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ సిఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వద్ద శుక్రవారం రాత్రి వాహనాల తనిఖీలో మద్యం సేవించి మోటారు వాహనాలు నడిపే నలుగురి పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. లైసెన్సులు, ఇన్సూరెన్స్, మరియు సరైన పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయడాన్ని, ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్




కడప కార్పొరేషన్ మార్చి 14 ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష వేరువేరుగా మాట్లాడారు. శనివారం కడప ఫాతిమా మెడికల్ కాలేజ్ సెక్రటరీ ఏ కెయు. జవాద్ సిద్ధికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ సి సభ్యులు సోహెల్ అహ్మద్, నాయకులు సుభాన్ భాష, గౌసులాజం, షంషీర్, మాజీ డిసిసి అధ్యక్షులు నజీర్ అహ్మద్, కరిముల్లా, దాసరి శివప్రసాద్, తోటా కృష్ణ, డా. అస్గర్ అలీ ఖాన్, డా.జమాల్ బాష, ప్రొఫెసర్ గులాం తారిక్, నాయకులు షాహి ఆజం, నయీమ్, సలీం సాహెబ్, బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ర్యాంకర్‌ను

## అభినందించిన మంత్రి మండిపల్లి



లక్కిరెడ్డిపల్లి మార్చి 14, ప్రభాతవార్త

రాష్ట్రీయ మిలిటరీ స్కూల్(ఆర్ఎంఎస్)పరీక్ష ఫలితాలలో రాయచోటి పట్టణంలోని మురళి యుపి స్కూల్ విద్యార్థి పని రామ్ వర్మ 150 మార్కులకు గాను 138 మార్కులతో దక్షిణ భారతదేశంలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల శనివారం రాష్ట్ర రవాణా, యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆర్ఎంఎస్ ర్యాంకు సాధించిన పణి రామ్ వర్మ తల్లిదండ్రులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఆర్ఎంఎస్ ర్యాంకు సాధించిన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ స్కూల్స్ ఉన్న రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ కు రాయచోటి మురళి యుపి స్కూల్ నుండి విద్యార్థి పణి రామ్ వర్మ ఎంపిక కావడం రాయచోటి ప్రాంతానికి గర్వకారణం అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. జవహర్ నవోదయ,రాష్ట్రీయ మిలిటరీ స్కూల్,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పోటీ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న మురళి యుపి స్కూల్ విద్యార్థులను,పాఠశాల యాజమాన్యాన్ని ,ఉపాధ్యాయ బృందాన్ని మంత్రి మండిపల్లి అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దుద్యాల రవీంద్రారెడ్డి,బోర్ వెల్స్ సురేష్ రెడ్డి,చెన్న కృష్ణారెడ్డి,శివారెడ్డి,నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కొండూరు మురళీమోహన్ రాజు,విద్యార్థి తండ్రి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

### అన్నమయ్య జిల్లాలో పదో తరగతి పరీక్షలకు

## సర్వం సిద్ధం



### 124 కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 22,149 మంది విద్యార్థులు

### డీఈవో సుబ్రహ్మణ్యం

మదనపల్లె క్రైమ్ మార్చి 14 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లాలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 22,149 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఇందుకోసం మొత్తం 124 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 8 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు పరీక్షా సమయానికి 30 నిమిషాల ముందే (ఉదయం 9:00 గంటలకు) పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ముందుగానే వస్తే ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాసే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 248 మంది చీఫ్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లను, 1177 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఇప్పటికే చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి, పరీక్షల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, వెలుతురు వంటి ప్రాథమిక మౌలిక వసతులు ఉండేలా ఏర్పాట్లు పూర్తయయ న్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి పరీ క్షా కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బం దిని అందుబాటులో ఉంచేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పా ట్లు పూర్తి చేసిందన్నారు. అత్య వసర పరిస్థితుల్లో విద్యార్థులకు వైద్య సహాయం అందించేందుకు మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచారన్నారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని డీఈవో సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇటువంటి సమస్యలు ఉన్న డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9100040686 ను సంప్రదించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ సోమవారం ఉదయం 9 గంటల నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

### ఇఫ్తార్‌ప్తార్ విందు కోసం స్థల ఏర్పాట్లను

## పరిశీలించిన మంత్రి





రాయచోటి, మార్చి 14, ప్రభాతవార్త

రేపటి ఇఫ్తార్ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి...ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరు కానున్న మైనార్టీ న్యాయ శాఖ మంత్రి ఎం డి ఫారూక్.. పవిత్రమైన రంజన్ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటిలో మార్చి 15 న ఏపీ రవాణా, యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరగనున్న ఇఫ్తార్ కార్యక్రమానికి ఏపీ మైనార్టీ న్యాయ శాఖ మంత్రి యన్ యం డి ఫారూఖ్ హాజరు అవుతున్నట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగనున్న ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాట్లను టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, యువనాయకులు మోర్యా రెడ్డి, మున్సిపల్,పోలీసులు,ఇతర అధికారులు తో పాటు ముస్లిం,మైనార్టీ నేతలతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. వేలాది సంఖ్యలో హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వసతి ఏర్పాట్లను కల్పించాలన్నారు. ఇఫ్తార్ కార్యక్రమానికి వచ్చేటువంటి వారికి ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు.

### పొద్దుటూరులో రూ .49 కోట్లతో

## యునాని హాస్పిటల్




### టెండర్లు పిలిచిన ఏపీ ఎంఎస్ఐడిసి

రాజంపేట, మార్చి14 ప్రభాతవార్త

పసిడిపురి పొద్దుటూరు పట్టణానికి మరో ఆణిముత్యం లాంటి హాస్పిటల్ రానుంది. ఇప్పటికే 350 పడకల ఆసుపత్రి ఉన్న ప్రొద్దుటూరు పట్టణంలో తాజాగా యునాని హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు 49 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. ఈ నిధులతో ప్రొద్దుటూరులో యునాని హాస్పిటల్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) శనివారం టెండర్లు పిలిచింది. ప్రాచీన వైద్యం అంటే యునానినే. అలాంటి యునానికి వైద్య సేవలు పొద్దుటూరు పట్టణంలో ప్రజలకు కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**13వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

వార్తలు లోపలి పేజీల్లో

### దిగుమతుల సునామీలో ..

## దేశీయ శనగ

### పీకల్లోతు కష్టాల్లో శనగ రైతు



ప్రొద్దుటూరు క్రైం, మార్చి 14, ప్రభాతవార్త:

కడప జిల్లాలో శనగ ఈ ఏడు 219639 ఎకరాల్లో సాగు చేశారు. దిగుబడి 2.51లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దిగుబడి బాగా వచ్చింది. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో శనగ ఒక వాణిజ్య పంటగా మారింది. నల్లబర్లీ పొగాకు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వైపు మొగ్గు చూపారు. కానీ సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన రైతులు పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయారు. ఏ పంట వేయాలో తెలియక ప్రత్యామ్నాయ పంటలు లేక రైతులు అయోమయంలో ఉన్నారు. నల్ల బర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ పంటను సాగు చేశారు. క్వింటాళుకు శనగలకు రూ.5875 కనీస మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో కొనఉగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. శనగలను కొంటామన్న నిర్ణయం సంతోషాన్ని కలిగించింది. కానీ ఎన్ని శనగలు కొంటారు? లేక దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తారా? విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు నగదు ప్రోత్సాహకాల సంగతేమిటి? విదేశీ శనగల దిగుమతులను ఆపేసి వ్యవసాయం, రైతు రక్షణకు తీసుకునే చర్యలు చాలా అవసరం. వ్యవసాయ రక్షణకు తీసుకునే చర్యలపై దీర్ఘకాలిక ప్రణాళిక కావాలని నిపుణుల అభిప్రాయం. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగలు ఇప్పుడు ధర లేక రైతులను దివాళా తీయిస్తున్నాయి. రైతులు కష్టపడి కావాల్సినంత పండిస్తున్నారు కానీ పప్పు ధాన్యాల పంపిణీ సరిగా లేదు. ఒక పక్క గోడౌన్లలో శనగలు కుళ్లిపోతుంటే మరోపక్క పేదవారికి పప్పు ధాన్యాలు అందడం లేదు. రేషన్ షాపుల ద్వారా శనగలను పంపిణీ చేస్తే ఇటు రైతులకు, అటు పేద ప్రజలకు మేలు జరుగుతుంది. దేశీయ ఉత్పత్తి సరిపోయినంత ఉంది. ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు.

### ఉగాది, రంజాన్ కానుకగా

## సిఎం సహాయనిధి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

ఉగాది, రంజాన్ కానుకగా నిరుపేదలకు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే 83మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి కింద రూ.1.3కోట్లు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ.6కోట్లకు పైగా సిఎం సహాయనిధి చెక్కులు నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మదనపల్లెతో పాటు తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకొన్న వారికి మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుపేదల సంక్షేమం కోసం సిఎం సహాయనిధి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలోల చికిత్సలు పొంది బిల్లులను సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నవీన్‌చౌదరి, నాయకులు నీలకంఠ, కత్తి లక్ష్మన్న, చిప్పిలి గురునాథ్, పణికర్‌రెడ్డి, నాగార్జునాబు, కెవి.నాగరాజ, శ్రీపతి, భారతీనాయుడు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పాల్గొనమాసంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పూజలు



సుండుపల్లె, మార్చి 14,ప్రభాతవార్త :
మండలపరిధిలోని ఆరోగ్యపురములో వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారికి తెలుగు సంవత్సరాది పాల్గొనమాసం చివరి శనివారం శుభ సందర్భంగా స్వామివారికి అభిషేకం అనంతరం పూల అలంకరణ అనంతరం స్వామివారికి మంత్రొచ్చరణ ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినది అలాగే ఆంజనేయస్వామి తులసి మాత గరుడమంతుడు స్వామివారికి కూడా ధూప దీప నైవేద్యం సమర్పించి మహాభారతి ఇవ్వడంజరిగింది. భక్తులతో కిటకిట లాడిన దేవాలయం. ముదుం పాడు గ్రామం కురువ పల్లి నివాసం ఉన్న శ్రీమతి శ్రీ రోజా హనుమాన్ నాయ క్ కుటుంబ సభ్యులు స్వామివారి ఆశీర్వాదంతో వారికి కుమారుడు జన్మనిచ్చారని, బాబు తులాభారం కానుకలు ఇచ్చారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఎడ్యుకేషన్ మార్చి 14 ప్రభాతవార్త:
మార్చ్ 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో కట్టుదిట్టమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె. సామూయేలు పేర్కొన్నారు జోన్-IV పరిధిలో విద్యాశాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ పరీక్షలు జోన్-IVపరిధిలోని మొత్తం 1125 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. మొత్తం 2,17,651 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 2,08,859 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, 8,792 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు లేదా ప్రజలకు ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారం కోసం సంబంధిత జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జోన్-ıజు కార్యాలయంలో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. ఎవరైనా తమ ఫిర్యాదులు లేదా సమస్యలను తెలియజేయాలనుకుంటే సూపరింటెండెంట్ ఎం. బాబు నాయక్ (9441683500), సూపరింటెండెంట్ ఎం. సురేష్ కుమార్ (8008244717)లను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువులనే వినియోగించాలి




నందలూరు, మార్చి 14 ప్రభాతవార్త:
వినియోగదారులు ఐఎస్ఐ మార్క్ కలిగిన వస్తువులనే వినియోగించాలని మండల డిప్యూటీ డీఈఓ నాగయ్య సూచించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులతో అవగాహన శోభాయాత్ర నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన, బీఐఎస్ క్లబ్ కోఆర్డినేటర్ నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువులు నాణ్యతతో పాటు ఎక్కువ కాలం మన్నికనిస్తాయని లక్ష్మీనారాయణ తెలిపారు. సరైన ధర-నాణ్యత మా హక్కు 'వినియోగదారుడా మేలుకో-నీ హక్కులు వాడుకో' అవగాహన పెంచు-హక్కులు రక్షించు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## దుష్ప్రచారమే తెదేపా అజెండా

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి




కడప కార్పొరేషన్ మార్చి 14 ప్రభాతవార్త:
రాష్ట్రంలో దుష్ప్రచారమే అజెండాగా చంద్రబాబు పాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు పంథా ఏమాత్రం మారలేదన్నారు. తిరుమల లడ్డు విషయం, వైయస్ వివేకా హత్య కేసు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వ్యవసాయం, ప్రాజెక్టుల వరకు ఏ విషయంలో కూడా వాస్తవాలు మాట్లాడకుండా వైసిపి పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం కడప వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ఓటు బ్యాంకుగా మార్చుకొనే ప్రయత్నాన్ని తెదేప నాయకులు కొనసాగిస్తున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఆధారాలు లేకుండా జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని పదే పదే ప్రచారం చేస్తూ తిరుమల లడ్డును అపవిత్రం చేశారని మండిపడ్డారు. ఏడుకొండల పై కూడా వివాదం సృష్టించారన్నారు. ఇప్పటికీ వివేకా హత్య కేసును రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారన్నారు. వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో 3.30 లక్షల కోట్లు అప్పు చేస్తే టిడిపి రెండు సంవత్సరాల పాలనలోనే 3.30 లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేశారని విమర్శించారు. దుష్ప్రచారమే అజెండాగా పాలన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలతోపాటు ఆదేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామి కూడా మొటికాయలు వేస్తాడని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ మేయర్ పాకా సురేష్, డివిజన్ ఇంచార్జ్ శ్రీరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :
జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్‌ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేనా పార్టీ 12సంవత్సరాలు నుండి ఎన్నో ఆటుపోటులు, కష్టాలు అవమానాలు ఎదుర్కొని దిగ్విజయంగా 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మెచ్చిన నాయకునిగా పవన్‌కళ్యాణ్ పేరు పొందారన్నారు. గతంలో రెండుచోట్ల ఓడిపోయిన అధైర్యపడకుండా ఆత్మసైర్యంతో పార్టీని నడిపించి మళ్లీ గెలుపొంది ఉపముఖ్యమంత్రి కావడం జరిగిందన్నారు. దేశంలో జనసేన పార్టీ కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రానైట్‌బాబు, అడపా సురేంద్ర, గడ్డం లక్ష్మీపతి, బండిమనోహర్, రెడ్డప్ప, జగదీష్‌బాబు, చంద్రశేఖర్, మోహనక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ బలోపేతానికి ప్రమిదలవుదాం : కోలా సోమశేఖర్



చౌడేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త
పుంగనూరు నియోజకవర్గంలో జనసేనపార్టీ బలోపేతానికి ప్రమిదవుదామని నియోజకవర్గ నాయకుడు కోలా సోమశేఖర్ అన్నారు. పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండులో జండా ఆవిష్కరణ, కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపేందుకు డిసిఎం పవన్‌కళ్యాణ్ అహర్నిశలూ శ్రమిస్తున్నార న్నారు. వైభవోపేతమైన జీవితాన్ని విడచిపెట్టి పేదలకోసమే పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. సభ్యత్వాల నమోదుతో పుంగనూరులోనే పార్టీని తిరుగులేని విధంగా చేసేందుకు జనసైనికులు, వీరనారీమణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పుంగనూరు సింగిల్‌విండో ఛైర్మన్ పగడాల రమణ, మండల నాయకులు గందోడి చరణ్, పురుషోత్తమ్, హేమంత్, శ్రీకాంత్, నరేష్, జనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ పీఎస్ పరిధిలో పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్

– వన్‌టౌన్ సీఐ వెంకట కొండారెడ్డి, సిబ్బంది



ప్రొద్దుటూరు క్రైం, మార్చి 14, ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలోని గాంధీరోడ్డులో ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్డును ఆక్రమించిన దుకాణాదారులు, తోపుడు బండ్ల వారికి పలు సూచనలు చేసి షాపింగ్‌కు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని నిర్ణీత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా వినియోగదారులకు తెలపాలని షాపుల నిర్వాహకులకు సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కడప దర్జీ పల్లె ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవం



ఒంటిమిట్ట, మార్చి.14. ప్రభాతవార్త
మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ప్రధాన కూడలిలో శనివారం కడప నుండి దర్జీపల్లె వరకు ఆర్టీసీ బస్సు నడిపేందుకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఆహ్వానితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండల స్థాయి టిడిపి నాయకులు ఆహ్వానం పలికారు. కడప నుంచి ఒంటిమిట్ట మీదుగా దర్జీ పల్లికి వెళ్లే ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. గతంలో కడప నుంచి ఒంటిమిట్ట మీదుగా దర్జీ పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు ఉండేదని కొన్ని కారణాలవల్ల నిలిపివేయడం జరిగిందని మరల ఆర్టీసీ వారు ప్రజల సౌకర్యార్థం ఈ గ్రామానికి ఆర్టీసీ బస్సు రాకపోకలు జరిపేందుకు అనుమతి ఇవ్వడం శుభదాయకమన్నారు. దీంతో మండలానికి చెందిన నాలుగు పంచాయతీలు ఈ బస్సు గుండా రాకపోకలు జరుపు కోవచ్చన్నాడు. విద్యార్థులు చదువుకునేందుకు పాఠశాలలకు, కళాశాల లకు వెళ్లేందుకు, రైతన్నలు తమ పంటలు సరఫరా చేసుకునేందుకు బస్సు సౌకర్యం అనుకూలంగా ఉంటుందన్నాడు. ఏది ఏమైనప్పటికీ మండల ప్రజ లందరూ బస్సు ద్వారా రాకపోకలు జరుపుకునేందుకు అనుకూలంగా ఉంటుం దని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు అడ్డలూరి. ముద్దుకృష్ణారెడ్డి, ఏవన్ కాంట్రాక్టర్ వెంకటరమణ, కొత్తపల్లి .బొబ్బిలి రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరద పై నిత్యం నిరాధార ఆరోపణలు చేయడం రాచమల్లు నైజం

### 9 కోట్ల 30 లక్షలు శనగల కొనుగోళ్లు జరిగితే 13 కోట్ల అవినీతి ఎలా సాధ్యం

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్




ప్రొద్దుటూరు మార్చి 14 ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి పై నిత్యం నిరాధారమైన ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నైజమణి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ ఉల్లా టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం కానీ టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ శనగల కొనుగోలు కేంద్రంలో 13 కోట్ల అవినీతి జరిగిందంటూ రాచమల్లు చేసిన ఆరోపణలపై వారు ఘాటుగా స్పందించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మరియు వారి తనయుడు కొండారెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేసి బురద జల్లే ప్రయత్నం చేయడం తగదు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న సదుద్దేశంతో మార్కెట్లో సెనగలు 5 వేలు ఉంటే ప్రభుత్వం 5875తో కొనుగోలు చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. శనగల కొనుగోలు కేంద్రంలో రాచమల్లు అవినీతి ఆరోపణలపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు తాము సంబంధిత అధికారులను విచారించగా ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారని తెలిపారు. ఇప్పటివరకు 15697 క్వింటాళ్లు శనగలు కొనుగోలు చేస్తే 9 కోట్ల 30 లక్షలు వ్యాపార లావాదేవీలు జరిగాయని కానీ రాచమల్లు 13 కోట్లు అవినీతి జరిగిందంటూ రాద్ధాంతం చేయడంలో ఆంతర్యం ఏమని ప్రశ్నించారు. కేవలం ఉనికి కోసమే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి పై నిత్యం అవినీతి మరకలు అంటించే ప్రయత్నమేనని తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ఎప్పటికీ అవినీతిని ప్రోత్సహించడని అది ప్రజలకు తెలుసని గత వైసిపి పాలనలో రాచమల్లు చేసిన అరాచకాలు నూతన కూరగాయల మార్కెట్లో చేసిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలుసు అన్నారు. అవినీతి అంతా మీరు చేసి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కేవలం నంద్యాల వరదరాజులు రెడ్డి అభిమానులు కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారన్న ఒకే ఒక కారణంతో ఎమ్మెల్యే పై రాచమల్లు విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిజంగా రైతులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే మార్కెట్లోకి వచ్చి పరిశీలించవచ్చని ఎవరు అడ్డు చెప్పరని అన్నారు ఇప్పటికైనా ఆరోపణలు చేసే ముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



ముద్దనూరు,మార్చి 14 ప్రభాతవార్త:
మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్ఎం కాంపౌండ్ కాలనీలో శనివారం నాడు జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్, జమ్మల మడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక సీఐ నగేష్ బాబు, ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి, కొండాపురం సిఐ ఆధ్వర్యంలో అనుమానిత, పాత నేరస్తుల ఇళ్లలో, ఇంటి ఆవరణలో క్షుణ్ణంగా పరిశీలించి ఎవరైనా చట్ట వ్యతిరేకత కార్యకర్తలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు పోలీసు యంత్రాంగం తీసుకుంటుందని హెచ్చరించారు. సిబ్బంది పరిశీలనలో 30 ద్విచక్ర వాహనాలు మూడు రిక్షా ఆటోలు సరైన పత్రాలు లేనందున వాటిని స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా ఎటువంటి గొడవలకు పాల్పడకుండా మీ పనులను మీరు సక్రమంగా నిర్వహించుకోవాలని అనవసర గొడవలకు పాల్పడి మీ భవిష్యత్తు పిల్లల ఉన్నతమైన భవిష్యత్తును అర్ధాంతరంగా ముగించుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పొద్దుటూరు ఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

## వికలాంగులకు గృహోపకరణాలు పంపిణీ



తొండూరు మార్చి 14 ప్రభాతవార్త :
తొండూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు భాస్కర్ రెడ్డి మాతృమూర్తి వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి ఆర్థిక సహాయంతో కొంతమంది అవయవాలు లేని వికలాంగులకు గృహోపకరణాలైన వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. అంతకు మునుపు భాస్కర్ రెడ్డి అమ్మగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా తన తల్లి స్మారకార్థం దివ్యాంగులకు చేయూతనందించిన తొండూరు భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు.

## కరాటే పోటీల్లో విజయభారతిస్కూల్ విజయభేరి



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :
మదనపల్లెలో జరిగిన తొలి ఇంటర్‌స్కూల్ ఒకినవ గోజు ర్యూకరాటే చాంపియన్ షిప్-26 పోటీల్లో విజయభారతి స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ప్రథమ స్థానంలో 20మంది, ద్వితీయస్థానంలో 15మంది, తృతీయ స్థానంలో 45మంది ప్రతిభ కనపరచి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకొన్నారు. విజయభారతి స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనపరడంతో స్కూల్ ఛైర్మెన్ డాక్టర్ ఎన్.సేతు విద్యార్థులను అభినందించారు. చాంపియన్ షిప్‌లో గెలుపొందిన విద్యార్థులకు ఛైర్మెన్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎం.మణిసాయి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 112 వ శ్రీ నారాయణరెడ్డి స్వామి ఆరాధన మహోత్సవములు



బ్రహ్మంగారిమఠం, మార్చి 14, ప్రభాతవార్త :
జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నడయాడిన ప్రాంతం బ్రహ్మంగారిమఠంలో బ్రహ్మంసాగర్ సమీపమున వెలసిన శ్రీ అవధూత నారాయణరెడ్డి యోగేంద్ర స్వాములవారి 112 వ ఆరాధన మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుపుతున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు భక్తులకు ఆహ్వానం పలుకుతూ స్వాములవారి ఆరాధన మహోత్సవములు 15 వ తేదీ నుండి 16 వరకు అంగరంగ వైభవంగా జరుపుతున్న సందర్భంలో రాష్ట్రం నలుమూలన ఉన్న స్వామి వారి భక్తులు అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు మరియు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి భక్తులు ఈ మహోత్సవాలలో పాల్గొని శ్రీఅవధూత నారాయణరెడ్డి యోగేంద్ర స్వాములవారి ఆశీస్సులు పొందాలని వారు భక్తులను కోరారు. ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజలు అభిషేకములతో జరిపి సాయంత్రం నాలుగు గంటలకు వివిధ కార్యక్రమంలో పాటి సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు భజన బృందములు వారిచే గొప్ప భజన కార్యక్రమం కలవు. ఈ కార్యక్రమంలో బొమ్మ శివ నారాయణ రెడ్డి అలాగే ట్రస్ట్ సభ్యులు బొమ్ము ప్రతాప సింహారెడ్డి , బొమ్ము కృష్ణారెడ్డి, శ్రీ బొమ్ము విజయభాస్కర్ రెడ్డి, బొమ్ము ఉపేంద్రనాథరెడ్డి, బొమ్ము రామ మోహన్ రెడ్డి, మరియు బొమ్ము గోపాల్ రెడ్డి, శ్రీయపు బలరామిరెడ్డి, అయ్యప్ప రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఢిల్లీలో వెలుగు దివ్యాంగులు విశేష ప్రతిభ

ప్రశంసించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :
ఢిల్లీలోని యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన బియాండ్ బౌండరీస్ నృత్యంలో పాల్గొని వెలుగు దివ్యాంగులు విశేష ప్రతిభ కనపరిచారు. వీరిని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్‌పి దీరజ్‌కునుబిల్లి, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు ప్రశంసించారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలోని బధిరులైన చిన్నారులు ఇటీవల న్యూ ఢిల్లీ యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యపోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరచి దేశంలోనే తృతీయ స్థానంలో నిలిచి బహుమతితో పాటు బ్రోన్జ్ మెడల్‌ను అందుకొన్నారు. ఈ సందర్భంగా వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ బాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ బధీరులైన చిన్నారులకు డ్యాన్స్ నందు ఇంతటి నైపుణ్యం సాధించడానికి ప్రోత్సాహం అందించిన యోగా టీచర్ డాక్టర్ అనితలక్ష్మీని అభినందించారు. దేశంలోనే మూడవ బహుమతి రావడం స్కూల్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందన్నారు.

## 13వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



సుండుపలె,మార్చి 14,ప్రభాతవార్త :
మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జనసేన కూటమి శ్రేణులను కలుపుకుని రాజంపేట నియోజకవర్గ నాయకులు రామా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండాని ఎగరవేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఎన్నో రకాల వడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం జనసేన పార్టీ వ్యవస్థాపక అధినేత మరియు రాష్ట్ర డిప్యూ టీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ మారుమూల గ్రామాలే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పన రవాణా సౌకర్యం ఉండేందుకు గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అధికారం ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసమే ముఖ్యంగా జనసేన పార్టీ ఆవిర్భావం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరాజు, రవీంద్ర, సోమల వెంకటేష్, రుసేంద్ర, రఘురామరాజు, పూజారి ఆంజనేయులు, సిద్దయ్య,నాగరాజ జనసేన శ్రేణులు కూటమి నేతలు మాజీ గ్రామ అధ్యక్షులు చెన్నంశెట్టి వెంకటరమణ, పెద్దబ్బ,రెడ్డయ్యరాజు ,భాస్కర్ ,భాష రైతులు స్థానికులు చుట్టుపక్కల గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి అత్యధికంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



దువ్వూరు, మార్చి 14, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కడపకర్నూలు జాతీయ రహదారిపై గుడిపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మజారి రామలింగన్న అలియాస్ హరిబాబు(50) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బాలాయ పల్లె గ్రామానికి చెందిన రామలింగన్న దువ్వూరు నుండి మైదుకూరుకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా గుడిపాడు వద్ద గల జాతీయ రహదారిపై వెనుక వైపు నుండి కారు మోటార్ సైకిల్ ను ఢీకొంది. దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న రామలింగన్న ఎగిరి కింద పడటంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనంలో మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం రామలింగన్న మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన రామలింగన్నకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ భూషణం తెలిపారు.

## లింగాల శనగల గోదామును పరిశీలించిన మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్

రైతులు దళారులకు కాకుండా ప్రభుత్వ గోదాములకు శనగలు ఇవ్వాలని సూచన



పులివెందుల, మార్చి 14 ప్రభాతవార్త :
పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో రైతుల నుండి కొనుగోలు చేస్తున్న శనగల గోదామును శనివారం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రమీలా దేవి, బిజినెస్ మేనేజర్ ఖాదరవల్లి పరిశీలించారు. గోదాంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ గోదాం ఇన్‌చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డి వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తీసుకొచ్చిన శనగల నాణ్యతను పరిశీలించిన అధికారులు, తూకాలు వేసే విధానం సక్రమంగా జరుగుతోందా లేదా అని పరిశీలించారు. అలాగే శనగల మూటలకు ట్యాగులు సరైన విధంగా వేస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా వారు తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు పండించిన శనగలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.5875 గిట్టుబాటు ధరను నిర్ణయించిందని తెలిపారు. అయితే కొంతమంది దళారులు రూ.5300 నుంచి రూ.5400 వరకు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు దళారుల మాటలకు మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన గోదాము లకే తమ శనగలను ఇవ్వాలని సూచించారు. రైతులు గోదాములకు శనగలను అందజేస్తే 15 రోజులలోపే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నందలూరు, మార్చి 14 ప్రభాతవార్త :
జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నందలూరులో మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురివిగారి వాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ సమన్వయ కర్త అతికారి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జనసైనికులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పేటగడ్డలో జనసేన నాయకులు తోట కేదార్నాథ్ బాబు ఆధ్వర్యంలో యువతతో కలిసి కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ 13 సంవత్సరాల క్రితం కొణిదల పవన్ కళ్యాణ్ పేద, బడుగు, బలహీన వర్గాలు మరియు మైనారిటీల హక్కుల కోసం ప్రశ్నించే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత వెంకటరమణ, జనసేన సీనియర్ నాయకులు శివగౌడ్, అరుణ్ పాండే, టంగుటూరు ఈశ్వర్, హోటల్ శివ, బన్నీ, ప్రతాప్, వాసురెడ్డి, లేబాక ప్రవీణ్, నరహరి, మస్తాన్ రాయల్, శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగడికి వెళ్లిన మహిళ అదృశ్యం

మదనపల్లె క్రైమ్ మార్చి 14 ప్రభాతవార్త.
తినుబండారాల కోసం అంగడికి వెళ్లిన ఓ వివాహిత తిరిగి ఇంటికి రాకుండా అదృశ్యమైన ఘటన మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై మదనపల్లి తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాలూకా ఎస్సై చంద్రమోహన్ శనివారం మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం. మదనపల్లి మండలం, కోళ్లబైలు గ్రామ పంచాయతీ పరిధిలోని నీరుగట్టువారిపల్లె సమీపంలో గల వెంకటేశ్వరపురానికి చెందిన సయ్యద్ మహమ్మద్ రఫూఫ్ భార్య మెహతాజ్ బేగం. శుక్రవారం రాత్రి తన పిల్లలకు తినుబండారాలు (స్నాక్స్) తీసుకువస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వెళ్ళింది. చాలా సమయం గడిచినా మెహతాజ్ బేగం ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త రఫూఫ్, వెంటనే స్థానిక ప్రాంతాల్లో గాలించారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఆరా తీసినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం ఉదయం రఫూఫ్ మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత భర్త ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సంకీర్ణ పాలనకు ప్రధాన పాత్ర జనసేన పార్టీ పాత్ర కీలకం.. ఇంచార్జ్ దినేష్

**పీలేరు మార్చి 14 ప్రభాతవార్త:**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన సేన పార్టీ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బెజవాడ దినేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి అధ్యక్షతన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులతో కేక్ కట్ చేసి అందరికి పంచు పెడుతూ బాణ సంచాలు పేల్చి ఘనంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, జై జనసేన జై జై జనసేన అంటూ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 జేఎస్పి తంపున తన తొలి ఎన్నికల్లో పోటీ చేసి ఒక ఎమ్మెల్యే సీటును గెలుచుకొని దాదాపు 6 శాతం ఓట్లు సాధించి తదనంతరం రైతు సంక్షేమం, అక్రమఇసుక, తవ్వకం, మహిళల భద్రత, మరియు భూ ఆక్రమణల వంటి అట్టడుగు స్థాయి సమస్యలపై దృష్టి సారించిందని, రాష్ట్రంలో కూటమి పార్టీని ఏర్పాటు చేయడంలో జనసేన పార్టీ పాత్ర కీలకమైందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 ఒక్క ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు గెలుపొంది సంకీర్ణ పాలనలో ముఖ్య భాగంగా మారిందని ఆయన వివరించారు. ప్రభుత్వ పనితీరు మరియు సంస్థలలో జరిగే ఏ రకమైన అవినీతినైన ప్రశ్నించడం, ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించడం జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, ఉపాధ్యక్షులు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి గణేంద్ర, రాజేష్ జనసేన నాయకులు మోటాటి సుబ్బయ్య, గాలి మహేష్, అండే సురేష్, రాఘవ, సుధాకర, రవి తేజ, దూది నరేష్, జనసేన నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.


జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## ఎనిమిది సంవత్సరాల నిరీక్షణకు తగిన న్యాయం

**ముద్దనూరు మార్చి 14, ప్రభాతవార్త :**

స్థానిక సివిల్ స్థలం చర్చి చెందినదని శనివారం కోర్టు తీర్పు ఇవ్వడంతో బిషప్ రైట్ రేవ. సంతోష్ ప్రసన్నరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా కోర్టులో కొనసాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో సంఘానికి అనుకూలంగా తీర్పు రావడం ఆనందకరమైన విషయమన్నారు. బ్యూల సంతోష్ నిరంతర కృషి, ప్రార్థనలు వల్ల ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పాస్టరేట్ చైర్మెన్ రేవ. బి. భాస్కర్ బాబు షాపింగ్ కాంప్లెక్స్ ను అధికారికంగా స్వాధీనంలోకి తీసుకుని పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దయాసిస్ సెక్రెటరీ జైల్ల ప్రభుదాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నేడు గరుగుపల్లి ఎల్లమ్మ జాతర మహోత్సవం

**గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):**

మండలంలోని గరుగుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం నేడు సాయంత్రం 6 గంటల నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నదని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోమవారం తెల్లవారుజామున బాణసంచా నడుమ సంప్రదాయ బండ్లు, బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించే కార్యక్రమం జరగనుంది. ఈ మహోత్సవానికి పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ జాతర మహోత్సవంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## యాచకులకు అల్పాహారం ప్యాకెట్లు పంపిణీ..

**కడప కార్పొరేషన్ మార్చి 14 ప్రభాతవార్త:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపీ ఎన్జీజిఓ సంఘము రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అనుక్షణం పాటుపడుతున్నారని కడప జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి , పి. నిత్యపూజయ్య కొనియాడారు. ఆయన జన్మదినం సందర్భంగా శనివారం కడపలో రోడ్డుకు ఇరువైపులా (ఫుట్ పాత్ ) మీద ఉన్న బీదలకు అల్పాహారం బ్రేడ్ పాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి కోశాధికారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు, బాలపుల్లయ్య, లక్ష్మీదేవి, ్సయుక్త కార్యదర్శి, రాజశేఖర్, పద్మనాభరావు, హీరామీయ్య, శ్రీనివాసులు, ఉమెన్ వింగ్ చైర్మెన్, బి. కృష్ణకుమారి, కన్వీనర్ ఎన్. ఎం.సునీత, సంగీత, బి.రాణి, సుమలత, జానకి, సిటీ అధ్యక్షులు, చిన్నయ్యా, కార్యదర్శి, సాంబశివరావు, సైలేశ్వర్ రెడ్డి, హరి, సుబ్బారాయుడు, గోపి శ్రీనివాస్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య నాల్గవతరగతి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు, కాటమయ్య, రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు మునయ్య, ఉద్యోగులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో చెన్నారెడ్డి ప్యానల్‌ను బలపరచాలి



**బద్వేలు అర్బన్,మార్చి 14, ప్రభాతవార్త**

త్వరలో జరగనున్న కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు చెన్నారెడ్డి నాయకత్వంలో రూపొందించిన ప్యానల్‌ను బలపరచాలని గవర్నమెంట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి రామ్మూర్తి నాయుడు కోరారు. శనివారం బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులకు సకాలంలో డీఏలు అందేలా రాష్ట్ర సంఘం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ల కృషితో ఏప్రిల్ నెలలో ఒక డీఏ మంజూరు అయ్యే అవకాశముందని తెలిపారు. త్వరలో పెన్షన్ దారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేసే అవకాశం ఉందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో అందరూ సహకరించాలని, సాధ్యమైనంత వరకు సామరస్యంగా ఎన్నికలు జరగాలని కోరారు. ఒకవేళ ఎన్నికలు జరిగితే చెన్నారెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని, అధ్యక్షుడిగా రామ్మూర్తి నాయుడు, కార్యదర్శిగా నాగమణి రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షుడు గంజికుంట పుల్లయ్య, గౌరవ సలహాదారు గడి పుల్లమ్మరాజు, కోశాధికారి గంగన్న, ఉపాధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య, ఆనందరావు, రాఘవరెడ్డి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, లక్ష్మిరెడ్డి, సుబ్బరాయుడు, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

**బద్వేల్ అర్బన్ మార్చి 14 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని శనివారం శీలంవారిపల్లి హరిజనవాడలో జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పేదల మధ్య కేక్ కటింగ్ మరియు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బద్వేల్ జనసేన యువతరం నాయకులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, దద్దం నాగార్జున మరియు బాల చెన్నయ్య ఆధ్వర్యంలో జనసేన సీనియర్ నాయకులు తుడిమెల్ల మురళీ కృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. సాధారణ పార్టీగా స్థాపించి ఏ అండ లేకుండా ప్రస్తుతం అసాధారణ రీతిలో జనసేన పార్టీ ఉందంటే అది పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందన్నారు. రాబోయే రోజులలో పార్టీ అభివృద్ధికి ప్రతి జన సైనికుడు మరింత పాటుపడి ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు మఠం సత్రం చైర్మన్ దఅశోక్, నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర, ఏఎంసి డైరెక్టర్ చిన్ని సుబ్బారావు, మరియు గోపవరం జనసేన నాయకులు పి మనోహర్,శ్రీకాంత్ రెడ్డి బద్వేల్ జనసేన యువ నాయకులు వాయిలేటి శ్రీనివాసులు, తుడిమెళ్ళ సురేంద్ర, మస్తాన్, వంశీకృష్ణ, సింగంశెట్టి సుధీర్‌లు పాల్గొన్నారు.





## లోకాదళత్ ద్వారా సమస్యలు పరిష్కారం



**లక్కిరెడ్డిపల్లి: మార్చి 14 ప్రభాతవార్త**

లోకదాళత్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని మండల్ లీగల్ అథారిటీ చైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ పేర్కొన్నారు. జాతీయ లోకాదళత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టు నందు లోకాదళత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ లోకదాలత్ లో రూ.7లక్షల 70 వేల 84 వసూలు అయినట్లు కోర్టువర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జడ్జి భరత్ కమల్ మాట్లాడుతూ క్షణకావేశంతో కేసులు పెట్టుకొని పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగద్దన్నారు. ఏదైనా సమస్య వస్తే సానుకూలంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. దీనివల్ల కుటుంబాలు వీధిన పడతాయని కక్షిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, బాలాజీ రెడ్డి, రెడ్డెన్న,కోర్టు సిబ్బంది ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

**సిద్ధవటం మార్చి13 పభాతవార్త :**



జనసేన పార్టీనీ స్థాపించి 13వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో 70 అడుగుల జనసేన జెండా ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి జన సైనికులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ శనివారం మాట్లాడుతూ గ్రామ గ్రామాన జనసేన జెండా రెపరెపలాడే విధంగా ఒక పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు

## విక్టరీ స్కాట్ గ్రూప్ వార్షికోత్సవ వేడుకలు

**నందలూరు, మార్చి 14 ప్రభాతవార్త :**

స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కాట్ గ్రూప్, నందలూరు ఆధ్వర్యంలో 27వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే ప్రాంగణంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పాడుతా తీయగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ లయన్ కుర్ర మణి యాదవ్, జి. శ్రీనివాసులు, గురివిగారి వాసు, అనుముల ఈశ్వరయ్య, సమ్మెట ఉమా మహేష్ (చిన్న) ఒలిమి సుధా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో జడ్పీ ప్లేగ్రౌండ్ అరవపల్లి యన్. అరవింద్ జట్టు ప్రథమ బహుమతి రూ.5,000, రైల్వే జట్టు నందలూరు (సుదీర్ టీమ్) ద్వితీయ బహుమతి రూ.3,000 అందుకుంది. ఈ బహుమతులకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీకి చెందిన అతికారి కృష్ణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వేపగుంట సామ్రాజ్ , యన్. హర్ష, జి. అరుణ్ కుమార్, సౌందర్ రాజ్, సి. రూపేష్, ఆర్. జయకుమార్, యమ్. జస్వంత్, యన్. సాయి, వి. ప్రకాష్ రాజ్, మనోజ్, కుట్టి, చరణ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నూలివీడులో పట్టపగలే చోరీ - బంగారం అపహరణ

**గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని నూలివీడు గ్రామంలోని వడ్లపల్లిలో శనివారం పట్టపగలే జరిగిన చోరీ స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన శిబ్యాల ప్రమీలమ్మ ఇంటిలో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి సుమారు 10 తులాల బంగారం, వెండి గొలుసులు, నగదును దోచుకెళ్లినట్లు బాధితురాలు తెలిపారు. ఉదయం కుటుంబసభ్యులు గొర్రెలను మేపడానికి బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దొంగలు ఇదే అవకాశంగా భావించి ఇంటి తలుపులు తెరిచి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారం, వెండి నగలను అపహరించినట్లు సమాచారం. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత తలుపులు తెరిచి ఉంటం గమనించిన ప్రమీలమ్మ లోపలికి వెళ్లి చూడగా నగలు, నగదు కనిపించకపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన బీటెక్ రవి

**పులివెందుల, మార్చి 14, ప్రభాతవార్త :**



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తామని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు నియోజకవర్గంలోని పలువురు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిసమస్యకు పరిష్కారం

**పోరుమామిళ్ల రూరల్, మార్చి14 ప్రభాతవార్త :**



నాలుగు లైన్లరోడ్డు విస్తరణ మరమ్మతుల కారణంగా పైపులైను పూర్తిగా దెబ్బతినడంతో నీటి సరఫరా కొన్ని వీధులకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికితీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి పూర్తిగా దెబ్బతిన్న పైపులైను యుద్ధ ప్రాతిపదిన మరమ్మతుచేపించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**యర్రగుంట్ల మార్చి 14 ప్రభాతవార్త :**

ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు యర్రగుంట్ల మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యర్రగుంట్ల పట్టణంలో మొత్తం 4 పరీక్ష కేంద్రాల్లో 744 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 296 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో229, రాణి వనం పాఠశాలలో 119, సెయింట్ థామస్ పాఠశాలలో 100 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ప్రతి సెంటర్‌కు ఒక చీఫ్ సూపరింటెండెంట్,2 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు పరీక్ష నిర్వహణ విధుల్లో పాల్గొననున్నట్లు వివరించారు.పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు. ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సంబంధిత అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని ఎంఈఓ కోరారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధర్


విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న హెచ్ఎం తాటిపర్తి గంగాధర్

**పీలేరు మార్చి 14 ప్రభాతవార్త:**

మండలంలోని జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం నుంచి జరగబోయే ఎస్ఎస్సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్ పెన్ను పెన్సిల్ బాక్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో అందరూ విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయి పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలియజేశారు. గత విద్యా సంవత్సరంలో కూడా మన పాఠశాల నుండి 580 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ స్థానం, మూడో స్థానం, నాలుగో స్థానం సాధించారని అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం కూడా మంచి మార్కులు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడిలో ఆతికా షఫీ ఆధ్వర్యంలో రంజాన్‌తోఫా పంపిణి


రంజాన్ తోఫాను అందజేస్తున్న దృశ్యం

**పీలేరు మార్చి 14 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోని కలికిరి మండలంలోని గడిలో శనివారం ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గడిలో టిడిపి మైనార్టీ నాయకుడు ఆతికా షఫీ ఆధ్వరంలో, దాదాపు 300 కుటుంబాలకు, గోధుమపిండి, ఖర్జూరము, నూనె, బెల్లము, ఎర్రగడ్డలు, సేమ్యాలు, బియ్యము, పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, ఆతికా షఫీ సోదరులు, ఫరూఖ్, షాహిద్, నిజాం, హైదర్, ఆర్థిక షఫీ కుమారుడు అఖిల్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారిని ఢీకొన్న కారు

**మదనపల్లె క్రైమ్ మార్చి 14 ప్రభాతవార్త.**

ద్విచక్రవాహనంలో వెళ్తున్న చిరువ్యాపారిని కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం బి కొత్తకోట మండలంలో జరిగింది. సీఐ గోపాల్ రెడ్డి కథనం మేరకు బి.కొత్తకోటకు చెందిన చిరు వ్యాపారి శ్రీరాములు ద్విచక్రవాహనంలో పల్లెపల్లె తిరుగుతూ మురుకులు, నిప్పట్లు, చెక్కిలాలు విక్రయించుకునేవాడు. ఈ క్రమంలో వ్యాపార నిమిత్తం వాహనంలో వెళ్తుండగా మార్గమధ్యంలోని కాండ్ల మడుగు క్రాస్ వద్ద ఎదురుగా వచ్చిన కారు వేగంగా వ్యాపారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని స్థానికులు108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన పాల్గుణ మాసం పూజా కార్యక్రమం

**గోపవరం మార్చి 14 ప్రభాతవార్త.**



వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పాల్గుణ మాసం ప్రారంభంతో ఐదవ చివరి శనివారం సందర్భంగా హోమం అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ పాల్గుణ మాసం లో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నందలూరు, మార్చి 14 ప్రభాతవార్త :**

మండలంలో విద్యుత్ మరమ్మత్తు పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రాజంపేట డీఈఈ సురేంద్రనాథ్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చూడాలి

**పీలేరు, మార్చి 14 ప్రభాతవార్త:**



ప్రజలకు గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చూడడం గ్యాస్ డీలర్ల కర్తవ్యమని తహశీల్దార్ శివకుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గృహానికి సంబంధించిన సిలిండర్లు వ్యాపారాలకు, హోటళ్లకు, కర్మాగారాలకు వాడరాదన్నారు. ఎవరైనా గృహాలకు సంబంధించిన సిలిండర్లు వ్యాపారాలకు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల కొరత ఎక్కడా లేదని, ఆన్లైన్లో బుక్ చేసుకుంటే వారింటికి సిలిండర్లు సరఫరా చేసేందుకు డీలర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### - పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):**

మండలంలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి పిల్లి నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారుల పర్యవేక్షణలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్ణీత రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 535 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 210 మంది, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 193 మంది, ఉర్దూ హైస్కూల్‌లో 132 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఇప్పటికే మండల కేంద్రానికి తరలించి స్థానిక పోలీస్‌స్టేషన్లో భద్రపరిచినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.



## విద్యుత్ కనెక్షన్ తొలగించవద్దని వేడుకోలు

**మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :**



కుటుంబ సమస్యల నేపథ్యంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి గొడవలు జరుగుతుంటే కరెంటు కట్ చేస్తామంటూ విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తం పెంచారు . శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అన్నదమ్ములు 15 ఏళ్లుగా వేరువేరుగా ఉంటున్నారని వారి మధ్య ఉన్న తగాదాల వల్ల విద్యుత్తు కనెక్షన్ కట్ చేయమని విద్యుత్ అధికారులు వేడుకోగా వారు నోటీసులు అందించారని తెలిపారు. ఈ విషయమై కరెంటు కట్ చేయాల్సిన అవసరం లేదని న్యాయవాది నుంచి ట్రాన్స్కో వారికి అఫిడవిట్ సమర్పించారు. తగాదాలు కోర్టులో ఉంటే కోర్టులోనే తేల్చుకుంటామని బాధితులు పేర్కొన్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా వారి ఇల్లు కోటి వివాదాలు ఉన్నందువలన మేము ఎలాంటి కరెంట్ కట్ చేయలేదని కేవలం నోటీసులు జారీ చేశామని ట్రాన్స్కో ఏ ఈ రాము లక్ష్మయ్య పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**పీలేరు , మార్చి 14 ప్రభాతవార్త:**

డాక్టర్ ఎన్.బి.ఎన్. రెడ్డి, డాక్టర్ బింధురెడ్డి నిశ్చితార్థం స్థానిక ఎంఎం. కల్యాణమండపంలో శనివారం జరిగింది. ఆ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించారు. అనంతరం స్థానిక చెన్నారెడ్డికి వీధికి చెందిన శెట్టిపల్లె వెంకటరమణారెడ్డి, అనూరాధల కుమార్తె చందనకు శశికుమార్రెడ్డితో ఇటీవల వివాహం జరిగింది. వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తిరుపతి తాజ్లో కె. అధిత్ రెడ్డి. సాయిసన్వితల నిశ్చితార్థ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిత, ఆనంద్, చక్రధర్, అమరనాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, కాలనీ చిన్న. వెంకటరమణారెడ్డి, పి. ద్వారకనాథరెడ్డి, నాగార్జునరెడ్డి. సురేంద్రరెడ్డి, కిషోర్రెడ్డి, సదాశివ, చిన్నయల్లప్ప పాల్గొన్నారు.

## ఖాదరపల్లెలో పోలీసుల తనిఖీలు

**చాపాడు. మార్చి14.ప్రభాతవార్త :**

మండలంలోని ఖాదర్పల్లె గ్రామం నందు శనివారం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో, రూరల్ సీఐ శివశంకర్ యాదవ్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్యల పర్యవేక్షణలో వజ్రప్రహార్, కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శివశంకర్ యాదవ్ మాట్లాడుతూగ్రామాలలో ఘర్షణలకు దిగకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితుల సమాచారాన్ని 112 ద్వారా కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చాన్నారు. అనంతరం గ్రామంలో అనుమానితులు, పాత నేరస్తుల ఇళ్లలో,గడ్డివాములలోసోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పోలీసులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**నిమ్మనపల్లి మార్చి 14 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిమ్మనపల్లి(తెలుగు) నందు 16 వ తేదీ నుండి జరగబోవు 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎంఈఓ పద్మావతి చీఫ్ సూపరింటెండెంట్ శ్రీదేవిలు తెలిపారు. ఈ కేంద్రం నందు 325 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు. అందరికీ సరిపడా బల్లలు మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం ఫ్యాన్స్, మరుగుదొడ్లు వంటి అన్నీ కూడా చక్కగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిశీలనల DO శ్రీరాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలు,బ్రెడ్లు పంచిన జనసేన నాయకులు

**రామసముద్రం, మార్చి14 ప్రభాతవార్త**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామసముద్రం మండలం, చెంబకూరు గ్రామ పంచాయతీ కేంద్రంలో జనసేన నాయకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల అధ్యక్షుడు హోసూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో,జిల్లా జాయింట్ సెక్రెటరీ సనావుల్లా, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కెఎం బాబు అధ్యక్షతన ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు పాలు, బ్రెడ్లు పంచడం జరిగింది. అలాగే బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చాకల విశ్వనాథ్, సెక్రటరీ క్రాంతి,మంజు, గౌతమ్, బాలాజీ, నాగరాజా, వినోద్, హరీష్, శ్రీనివాసులు ముత్యాలు, జనసైనికులు పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ; నియోజకవర్గ ఇన్చార్జి బెజవాడ దినేష్

**పీలేరు, మార్చి 14 ప్రభాతవార్త;**

నియోజకవర్గంలోని పీలేరు వాల్మీకిపురం మండలాల్లో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పండగ వాతావరణంలో పీలేరు నియోజకవర్గ బాధ్యులు బెజవాడ దినేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి, మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ వాల్మీకిపురం మండల అధ్యక్షుడు పొలిమేర రెడ్డప్ప, ఏఎంసి డైరెక్టర్ దీపాని ప్రభాకర్ ఆధ్వర్యంలో పీలేరు మదనపల్లి టర్నింగ్ వాల్మీకిపురం జర్రావారిపల్లెలో శనివారం ఉదయం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బెజవాడ దినేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఎందరో మహానుభావులు పార్టీ కోసం కష్టపడి గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేశారని వారందరికీ జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సంవత్సరం నుండి పార్టీ సభ్యత్వ నమోదు ఉధృతంగా జరుగుతుందని అనుకున్న లక్ష్యాలు సాధించే దిశగా గ్రామస్థాయి నుంచి ఉద్యమీల నమోదు కార్యక్రమం చురుగ్గా జరుగుతుందన్నారు. వాల్మీకిపురం మండలం జర్రవారిపల్లెలో మొదటిసారి జెండా ఆవిష్కరణ ఉత్సాహంగా డీజే మోతలతో ఒక పండుగ వాతావరణంలో జరిగిందని గ్రామంలోని యూత్ అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పీలేరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని ప్రతి ఇంటింటా జనసేన పార్టీ జెండా రెపరెపలాడాలని ప్రతి మహిళ ఒక వీర మహిళగా తయారు కావాలని ప్రశ్నించే గుణం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండలం ఉపాధ్యక్షులు గురు మోహన్, రాజేష్ కార్యదర్శి గజేంద్ర నాయకులు గాలి మహేష్ కామిశెట్టి సుధాకర్, రవి, మొకటి సుబ్బయ్య, మొకటి గణేష్ కలికిరి మండల అధ్యక్షులు రవి, షంషేర్ వెల్లి, అజగర్ వాల్మీకిపురం దీపాని ప్రభాకర్ ఏఎంసి డైరెక్టర్ పి రెడ్డప్ప మండల అధ్యక్షులు పవర్ మహేష్ మణికంత బాటసారి శీను వెంకీ శివ యుగంధర్ శీను వెంకటేష్ మోహిత్ రామకృష్ణ ప్రసాద్ ప్రహ్లాద వీర మహిళ ఉష, గుర్రం కొండకు చెందిన నక్క గోపి బెజవాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ఆవిర్భావ సమావేశంలో మాట్లాడుతున్న బెజవాడ దినేష్

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

**రాయచోటి మార్చి 14 ప్రభాతవార్త**

రాయచోటి పట్టణంలో నిర్వహించిన పవిత్ర ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో సమయం గడిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు.సామాజిక ఐక్యత, మత సామరస్యమే సమాజ అభివృద్ధికి బలం అని మంత్రి తెలిపారు.



# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 1 వరకు 3 సెంటర్లలో జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈవో సురేష్ తెలిపారు. ప్రతి సెంటర్ నందు విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలైన తాగునీరు, వైద్యం, నిరంతరం విద్యుత్తు, ఫ్యాన్లు, ఫర్నీచర్ సమకూర్చడం జరిగిందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కలికిరి ప్రభుత్వ పాఠశాలలో 199 మంది, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 210, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహల్ నందు 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**రాజంపేట, మార్చి14 ప్రభాతవార్త**

రాజంపేట,నందలూరు మండలం లోని 33/11 కేవీ ఫీడర్ కు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం, మరమ్మత్తులు జరుగుతున్నందువల్ల ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని రాజంపేట ఏ డి ఇ సురేంద్రనాథ్ తెలిపారు.క ఈ సబ్ స్టేషన్స్ , పరిసర గ్రామీన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాఖీ ఉదయం 08.00 నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు నిలిపి వేయడం జరుగుతుందన్నారు.సాధారణంగా రెండవ శనివారం పనులు చేస్తామని ,కానీ ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్న కారణం సోమవారం నుండి పదో తరగతి ఎగ్జామ్స్ ఉన్న కారణం గా సెలవు దినం ఆదివారం ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా ఆయన కోరారు.

# వైయస్సార్ పార్టీ బలోపేతమే మా ధ్యేయం

## రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వడ్డే హరి



**పీలేరు మార్చి 14 ప్రభాతవార్త;**

రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా రాష్ట్రంలో ఉన్న ఎస్సీ లందరూ పనిచేస్తామని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వడ్డే హరి అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డితో కలిసిమెలిసి మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతో రాష్ట్రంలో ఉన్న ఎస్సీలందరినీ ఏకతాటిపై తెచ్చేందుకు ఇప్పటికే పల్లె జిల్లాల్లో పర్యటించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని పార్టీ ఆదేశాలకు అనుగుణంగా రాబోయే స్థానిక సంస్థకు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించాలని పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామన్నారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలు

**బద్వేల్ అర్బన్ మార్చి 13 ప్రభాతవార్త :**

రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చిన్న వయసు నుండి కష్టపడి చదువుకున్నప్పుడే అనుకున్నా లక్ష్యాలను నెరవేర్చు కోగలుగుతారన్నారు, రత్నం స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి అర్బన్ సీఐ, కడప డ యాసిస్ ఛాన్సెలర్ రెవ. రెంట్ ఫాదర్ యల్. ఆరోగ్య రాజ్,టేకూర్ పేట్ మెడికల్ ఆఫీసర్ టి. శ్రీ విద్య, పి.వి. యన్. ప్రసాద్, ప్రొద్దుటూరు ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ సూపరిండెంట్ వాణి రత్నం ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు, సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. మార్చి నెల 16 వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యసన అనే ఆయుధం ద్వారానే జ్ఞానం మరియు శక్తిని సంపాదిస్తారని, అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు. తద్వారానే విజయం సునాయసన మవుతుందని పేర్కొన్నారు. న్యాయవాది పి. వి. యన్. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులను గాని లేదా తన తోటి విద్యార్థులను గానీ అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ టి. రత్నం మాట్లాడుతూ ఈ పరీక్షల సమయం విద్యార్థులకి అత్యంత విలువైన సమయమని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళికాబద్ధంగా చదువి,పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అభ్యసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి, పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. టేకూర్ పేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ . టి . శ్రీవిద్య మాట్లాడుతూ నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ప్రస్తుతం పరీక్షలు పూర్తి అయినంత వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్బంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్ మాష్టర్ జి. సుబ్బయ్య, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, కల్పన, లాల్‌బూ, అంజలి,రాజ కుమారి, నాగలక్ష్మి,, జిలాని,రజియా,హరిత,పార్వతి,హరికృష్ణ,శివ కుమార్, నాగ రాజు నాగయ్య, విద్యార్థులు మరియు తల్లి దండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.



# సూర్యనారాయణ రెడ్డిని సత్కరించిన నారా భువనేశ్వరి

**బద్వేల్ అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఘనంగా సత్కరించారు. ఇందిరా భాగంగా ఆమె సూర్యనారాయణ రెడ్డి కి మెమొంటో, ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ సత్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



**ప్రొద్దుటూరు మార్చి 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులకు తృతీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ప్రతి విద్యా సంస్థలలో సాధారణంగా జరిగే ఉత్సవమని మరియు విద్యార్థినులకు ఎంతో ప్రాముఖ్యత గల వేడుకలని తెలిపారు ఎందుకంటే విద్యార్థులకు విద్యా సంస్థల తో అధికారులతో మరియు తమ తోటి విద్యార్థులతో ఒక అనుబంధం ఏర్పడే అవకాశం ఉందన్నారు సందర్బంగా కళాశాల విద్యార్థులు తమకు కళాశాలలో మరియు అధ్యాపకులలో ఉన్నటువంటి అనుబంధాన్ని మరియు కళాశాలను విడిచి వెళుతున్నందుకు చాలా బాధగా ఉందని ఇటువంటి ఉద్వేగ భరిత ప్రసంగాలు చేసి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఫైనలియర్ లోనే తమకు ఉపాధి అవకాశాలు కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కోడైరెక్టర్ శైలుష డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు వివిధ విభాగ అధిపతులు ఆలీ సుకుమార్ జాబీర్ డాక్టర్ లావణ్య అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**తంబళ్లపల్లె మార్చి 14 ప్రభాతవార్త ః**

మండల కేంద్రంలో శనివారం జనసేన మండల నాయకులు గోల్లపల్లి సిద్ధమల్ రెడ్డి, జన సైనికులు, టిడిపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. క్రాస్ రోడ్ లో తంబళ్లపల్లె జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ జనసేన పార్టీ పతాకావిష్కరణ చేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సాయినాథ్ ను మండల జనసేన, కూటమి నాయకులు పూల మాలలు, దుస్సాలువులతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ వర్ధిల్లాలి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి, పోతుల సాయినాథ్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలకు హోరెత్తించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజ లు అన్ని రంగాలలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నట్లు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు ఐకమత్యంతో వైకాపా ను చిత్తుగా ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, నరేందర్ రెడ్డి, సురేష్, మండల అధ్యక్షుడు కరుణాకర్, మురళి, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బేర్శ్రీనివాసులు, పురుషోత్తం, నరసింహులు, వీరాంజనేయులు, రామచంద్ర, మ్యూజికల్ శివ, మణి, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరా చేయాలి

## రాజంపేట సబ్ కలెక్టర్ భావన

**రాజంపేట, మార్చి 14 ప్రభాతవార్త**

గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రజలకు అందించడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన కోరారు. శనివారం తన ఛాంబర్ లో ఇండియన్, హెచ్ పి,భారత్ గ్యాస్ ఏజెన్సీలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్యాస్ స్పాట్ బుకింగ్ వద్దన్నారు. నిబంధనల మేరకు గ్యాస్ బుకింగ్ చేసిన వెంటనే సరఫరా చేయాలన్నారు. ప్రజలు కూడా గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే సంప్రదించాలని కోరారు. ఆయా గ్యాస్ కంపెనీల మిస్డ్ కాల్ నెంబర్లకు, స్థానిక ఏజెన్సీలకు, ఐవిఆర్ఎస్ నెంబర్ల దొర గ్యాస్ బుక్ చేసుకోవాలని కోరారు.



గ్యాస్ ఏజెన్సీల సమావేశంలో సబ్ కలెక్టర్ భావన

# ట్రాఫిక్ సమస్యలపై కమిషనర్ పరిశీలన



**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14,ప్రభాతవార్త**

పట్టణంలో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న కొన్ని రహదారి డివైడర్ల సమస్యపై మునిసిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి విజ్ఞప్తి మేరకు హోమస్ పేట మరియు గాంధీరోడ్ మధ్య గాంధీ విగ్రహం వద్ద, అలాగే శ్రీరాములపేట మరియు గాంధీరోడ్ మధ్య డాక్టర్ ప్రసాద రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన డివైదర్ల వలన ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చిన నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి సంబంధిత ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు మున్సిపల్ సమావేశంలో ఈ సమస్యపై చర్చించి, అందరి ఆమోదంతో సరైన పరిష్కారం తీసుకువస్తామని తెలిపారు. డివైదర్ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అలాగే ఆ ప్రాంతాలలో రాకపోకలు సురక్షితంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మునిసిపల్ కమిషనర్ ను కోరారు. ప్రజల సౌకర్యం మరియు రహదారి భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమీషనర్ హామీ ఇచ్చారు.

# 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**దువ్వూరు, మార్చి 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ఈ నెల 16వ తేదీ నుండి జరిగే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమణయ్య తెలిపారు. దువ్వూరు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 460 మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని వారికి దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూలు, కస్తూరిబా పాఠశాల, పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. దువ్వూరులో 170 మంది, పుల్లారెడ్డి పేటలో 171 మంది, కస్తురిబాలో 113 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. వీరిలో 273 మంది ప్రభుత్వ పాఠశాలకు చెందిన వారు కాగా, 187 మంది ప్రైవేటు పాఠశాలకు చెందిన వారు ఉన్నారు. వీరందరికీ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్లో

# 1303 కేసులు పరిష్కారం



**పీలేరు, మార్చి 14 ప్రభాతవార్త:**

స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో 1303 కేసులు పరిష్కరించి రూ. 1,97,62,470 రికవరీ చేసినట్లు జిల్లా 11వ అదనపు జడ్జి ఎ. మహేష్ అన్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు బెంచ్ల ద్వారా లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ దీర్ఘకాలిక పెండింగ్ కేసులకు సంబంధించి కక్షిదారుల మధ్య రాజీ కుదుర్చి కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

# రహిబ్ షా దర్గా ఇఫ్తార్ విందు

**కడప కార్పొరేషన్ మార్చి 14 ప్రభాతవార్త:**



రహిబ్ షా దర్గా ఇఫ్తార్ విందును శనివారం దర్గా కమిటీ, 39వ డివిజన్ ఇంచార్జి అరిఫుల్ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత బాలకృష్ణ రెడ్డి, రషీద్, అఫ్జల్, మున్నా ,జావిద్, మన్సూర్ ఆలీ ఖాన్, చిట్టిబోయిన సుబ్బరాయుడు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ పాఠశాల అవార్డు



**వేంపల్లె మార్చి14(ప్రభాత వార్త )**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో నేషనల్ ఎడ్యుకేషనల్ సంస్థ నిర్వహించిన సమగ్ర అధ్యయనంలో కడప జిల్లాలోని మొత్తం 4029 పాఠశాలల నుండి సుమారు 15 లక్షల మంది తల్లిదండ్రుల ఫీడ్‌బ్యాక్ సేకరించారు. ఈ సర్వేలో విద్యా ప్రమాణాలు, బోధనా విధానం, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల నిర్వహణ వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ క్రమంలో వేంపల్లె పట్టణానికి చెందిన నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జాతీయ ఉత్తమ పాఠశాల అవార్డును అందుకోవడం విశేషం. ఈ అవార్డు లభించడం పట్ల నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కొట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైతికతలను విద్యార్థులకు బోధించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులను తయారు చేయడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ అవార్డు అందుకోవడం తమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు.

# భగవన్నామ స్మరణతో మనసుకు ప్రశాంతత

**పులివెందుల, మార్చి 14, ప్రభాత వార్త :**

భగవన్నామ స్మరణతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని మనిషి జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా ప్రశాంతత కోల్పోకుండా శాంతి మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో నూతనంగా నిర్మించిన విశ్వశాంతి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. బ్రహ్మకుమారీలతోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవన విధానంలో మనుషులు అనేక ఒత్తిడులు, సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఇతరులు మన ప్రశాంతతకు ఇబ్బంది కలిగించిన సందర్భాల్లో కూడా ఆవేశానికి లోనుకాకుండా భగవన్నామ స్మరణతో, ఆధ్యాత్మికతను ఆశ్రయించి ప్రశాంతంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా మహా తపస్విని రాజయోగిని బి.కె. జయంతి అమ్మని కలవడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఎంపీ తెలిపారు. అనంతరం పులివెందుల ఓంశాంతి కేంద్ర ఇంచార్జి రాధిక సిస్టర్ మాట్లాడుతూ, విశ్వశాంతి భవనం నిర్మాణానికి ఎంపీ అవినాష్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఆయన సహకారంతో ఈ భవనం నిర్మాణం సాధ్యమైందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్రహ్మకుమారీల ప్రతినిధులు ఎంపీని ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక సందేశాలతో కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మహా తపస్విని రాజయోగిని బి.కె. జయంతి, పులివెందుల సెంటర్ ఇంచార్జి రాధిక సిస్టర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమీలమ్మ, బ్రహ్మకుమారీలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన క్యాంటీన్ ప్రారంభోత్సవం

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 14, ప్రభాతవార్త:**

సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో కొత్తగా నిర్మించిన క్యాంటీన్ మరియు కాఫెటేరియాను శనివారం ప్రొద్దుటూరు డీఎస్పీ విభు కృష్ణ ప్రారంభించడంజరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ తమ విద్యార్థుల కోసం మంచి భోజన సౌకర్యం కల్పించడానికి విశాలమైన అన్ని విధాలా సౌకర్యవంతమైన విధంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్.ఓడీలు, అధ్యాపకులు హాజరయ్యారు.

# జివిఎస్ఇఎఫ్ నూతన కడప జిల్లా కార్యవర్గం

**రాజంపేట, మార్చి14 ప్రభాతవార్త**

రాష్ట్ర అసోసియేషన్ అనుబంధ సంఘం(జివిఎస్ఇఎఫ్)గ్రామ వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కడపజిల్లా, కడప సిటీ కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి నిత్య పూజయ్య , జిల్లా సంయుక్త కార్యదర్శి టి.పద్మ నాభరావు, కడప నగర అధ్యక్షులు కె.చిన్నయ్య, కార్యదర్శి జి.సాంబ శివ రావు, సచివాలయం ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ హరింద్ర ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప జిల్లా గ్రామ వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా హీరా మియ్య, సహాయ అధ్యక్షులుగా కె.చిన్న మస్తాన్ ,కార్యదర్శి టి .కిరణ్ ,ఉపాధ్యక్షులుగా హేమసుందర్‌రాజు, హస్తినాపురం శివ, ఓంకార్, రమణా రెడ్డి, మునీంద్ర రెడ్డి.మహిళా ఉపాధ్యక్షులు సుజాత ,కోశాధికారి సురేష్ బాబు, ఆర్గనైజషన్ కార్యదర్శి బాబు , సంయుక్త మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి ,సంయుక్త కార్యదర్శులుగా చిన్న గంగి రెడ్డి, వెంకట నారాయణ, గంగయ్య, నరసింహ వైద్య నాథ్, ఈసీ సభ్యులుగా ప్రదీప్, యోహాను ఎన్నికయ్యారు.



# దుర్గమ్మ సన్నితిలో ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

**వేంపల్లె:మార్చి 14(ప్రభాత వార్త )**

స్థానిక సాయినగర్ లో వెలసిన శ్రీదుర్గమ్మకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి, ఎంపి ని ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. అలాగే అలయ అర్చకుల నైతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, చక్రాయపేట జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బాబా షరీఫ్ ఎంపీటీసీ రాజకుమార్ రహమాతుల్లా ఖాన్.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాంప్రదాయ వృత్తుల ప్రయోగాలు

**కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త:**

కలికిరి శాంతినికేతన్ స్కూల్‌లో విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో కుల వృత్తుల్లో ఒకటైన మట్టితో కుమ్మరి వృత్తిలో చేసే మట్టిని ఉపయోగించి పిల్లలు వివిధ రకాలైన కుండలు, వినాయకుడి బొమ్మ, శివుడి బొమ్మ, ఇల్లు, కూరగాయలు, వివిధ ఆట వస్తువులు ఉపాధ్యాయుల సహకారంతో తయారు చేసి ప్రదర్శించారు. ఇందులో 1, 2, 3 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. వీటిని వీక్షించిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనలను తిలకించి వారి ప్రతిభను అభినందించి కరస్పాండెంట్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ శివకుమార్, ఉపాధ్యాయులు పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు.




# మాజీ విలేఖరికి అంత్యక్రియలు

**కలసపాడు, మార్చి 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని లింగారెడ్డి గ్రామంలో శనివారం మాజీ విలేకరికి అంత్యక్రియలు జరిగాయి. శుక్రవారం మాజీ విలేకరి అమరనాథ్ రెడ్డి గుండెపోటుతో చనిపోయారు. ఆయన సొంత గ్రామం కలసపాడు మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో సాయంత్రం 4 గంటలకు అంత్యక్రియలు జరిగాయి. ఇంటి పెద్ద పోవడంతో ఆయన భార్య, కొడుకు ఇద్దరు శోకసముద్రంలో మునిగిపోయారు.